



2లో

## నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ఎన్డీయే లక్ష్యం

- విద్యార్థులకు దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 30 శనివారం సంపుటి : 28 సంచిక : 281

# అధికారులు అలసత్వం వహిస్తే సహించం



### - మండల సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 29): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు, ప్రభుత్వ కార్యకలాపాలు సక్రమంగా అమలు చేసే విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల సర్వసభ్య సమీక్ష సమావేశంలో మార్కాపురంశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పొదిలి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు చక్కని సేవలు అందించాలని, కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు. తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. తదనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రాన్ని తిరిగి బాగు చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లు రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తేనే

2లో

# అధికారులా...? గంగిరెద్దులా..??









### - నోరు జారిన కౌన్సిలర్ కనకదుర్గ
### - మాట వాపస్ తీసుకోవాలి అని కమీషనర్ ఆగ్రహం
### - వాడీవేడిగా సాగిన మునిసిపల్ సమావేశం

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 29): అధికారులా..? గంగిరెద్దులా అని కౌన్సిలర్ కనకదుర్గ అధికారుల పై నోరు జారారు. శుక్రవారం మునిసిపల్ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురలీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లు మాట్లాడుతూ ఎంక్రోచ్మెంట్ కు మేం వ్యతిరేకం కాదని, అయితే కౌన్సిల్ సమావేశం లో తీర్మానం చేయకుండా ఎలా ఎంక్రోచ్మెంట్ చేస్తారని ప్రశ్నించారు. ఈ క్రమంలో కౌన్సిలర్ కనకదుర్గ మాట్లాడుతూ పదిమందికి నీడ ఇస్తూ, ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉన్న మునిసిపల్ పార్క్ ను స్వచ్ఛంగా సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామని, అలాంటి పార్క్ ను ఎలా తొలగిస్తారని అధికారులపై ధ్వజమెత్తారు. ఆయనెవరో కక్షసాధింపు తో చెపితే గంగిరెద్దుల మాదిరిగా తలూపుతారా అని అనడం తో, కమీషనర్ నారాయణ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులను అలా అనడం ఏ మాత్రం మంచిది కాదని,ముందు ఆ మాట వాపస్ తీసుకోవాలి అని అన్నారు.ఆక్రమణల తొలగింపు విషయం పై కమిషనర్ నారాయణ మాట్లాడుతూ 25 రోజులు ముందే నోటీసులు ఇచ్చామని, పోయిన కౌన్సిల్ సమావేశంలో ఈ విషయం చర్చించే లోపల పలువురు కౌన్సిలర్ లు వాకౌట్ చేసి వెళ్ళి పోయారని చెప్పారు. పార్క్ తొలగింపు విషయం పై మీకు ముందుగా సమాచారం ఇచ్చామని, సీఐ సుబ్బారావు మీతో మాట్లాడిన తర్వాత, మీరు అంగీకరించాకనే తొలగింపు

2లో

# విఓే ల చేతివాటం.. డ్వాక్రా సంఘాల నిధులు గోల్మాల్



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)రాష్ట్రంలో మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వాలు, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా పావల వడ్డీ రుణాలు అందిస్తున్నాయి. దశాబ్దాల నుండి మహిళలు డ్వాక్రా సంఘాలలో ఉంటూ బ్యాంకులు ఇచ్చే రుణాలు తీసుకుంటూ తిరిగి చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. అయితే వీటి పర్యవేక్షణ చేయాల్సిన విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్లు(విఎఓ) తమ చేతివాటం చూపించి నిధులు గోల్మాల్ చేసిన సంఘటన మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో చోటుచేసుకుంది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు వీఏవోలు ఒక్క దరిమడుగు గ్రామంలోనే 20 లక్షల రూపాయలకు పైగా స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఇక మండలం మొత్తంలో ఎన్ని లక్షల రూపాయల నిధులను ఈ వీఏవోలు స్వాహా చేశారో ముందు ముందు కానీ తేట తెల్లం కాదు.మండలం లోని దరిమడుగు గ్రామంలో సుమారు 70 వరకు వ ుహిళా సంఘాల గ్రూపులు ఉండగా, ఇద్దరు విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ లు ఉన్నారు.43 గ్రూపులు ఒకరు 26 గ్రూపులు ఒకరు ఆర్గనైజ్ చేస్తున్నారు. అయితే 43 గ్రూపులు ఆర్గనైజ్ చేస్తున్న వ్యక్తి, గ్రూపుల లీడర్లతో కుమ్మక్కు అయ్యి మూడు, నాలుగు గ్రూపుల లో గ్రూప్ సభ్యులకు తెలియకుండా సుమారు లక్షల్లో లూటీ చేశారు. సదరు సభ్యులు లోన్ కోసం ఎస్బిఐ బజార్ బ్రాంచ్ నందు సంప్రదించగా, ఫీల్డ్ ఆఫీసర్ ఆల్రెడీ మీకు లోన్ ఇచ్చాం కదా ? అవి కట్టాలి మీరు కట్టడం లేదు ఎందుకు కట్టలేదు అని అడగగాఒక్కసారిగా సభ్యులు బిత్తర పోయారు. దీంతో సభ్యులు లీడర్ని ప్రశ్నించగా ముఖం చాటేశారని సమాచారం. ఇదంతా కూడా గ్రూప్‌లీడర్లు విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ లు కుమ్మక్కు అయ్యారని తెలుస్తోంది. ఈ తతంగాన్ని ఆరా తీయగా, గ్రూప్ సభ్యుల సంతకాలను విఎఓ లే చేసితీర్మానాలు సృష్టించారని స్పష్టం అవుతోంది. మేనేజర్ ని ఫీల్డ్ ఆఫీసర్ని సెట్ చేసుకుని నగదును జమ చేసుకున్నారని సమాచారం. ఇదేంటి అని వెలుగు ఏపీఎం ను సంప్రదించగా త్వరలోనే వాళ్లతో మాట్లాడి నగదును రికవరీ చేపిస్తానని చెప్పి,కాస్త ఊరట కల్పించారని వినికిడి. ఇటీవల కాలంలో కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో నాయకుడు గ్రామ సభ ఏర్పాటు చేసినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సదరు నాయకుడు, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు కేసులు కూడా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇలాంటి వారి వలన మంచి వారికి, ప్రతినెల నగదును జమ చేసే సభ్యులకు అన్యాయం

2లో

## నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ఎన్డీయే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 29): విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలికవసతుల కల్పనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణం లోని పి.ఆర్ కాలనీ లోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు బాల్యం నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని,తల్లిదండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న కలలను నిజం చేయాలని, ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేధించేందుకు ఉపయోగపడతాయనిఅన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థిని తమ పిల్లలుగా భావించి, వారికి నాణ్యమైన ఆహారం, విద్యను అందించి వారిని తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే దుప్పట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాఖ అధికారి నాయక్, గిద్దలూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు అలసత్వం వహిస్తే సహించం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రం తిరిగి గాడిలో పడుతుందని అన్నారు. ఇప్పటికే ఈ ఐదు నెలల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం 150 పైగా హామీలు నెరవేర్చామని, 93 శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు ఎన్డీఏకు పట్టం కట్టడం జరిగిందని ప్రజల రుణం తీర్చుకోవడానికి రాబోయే ఐదేళ్లు మరింత శ్రమిస్తామని అన్నారు. ఇక పొదిలి లోని చిన్న చెరువు కబ్జాదారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టబోమని, పొదిలి కి సాగర్ త్రాగునీటి నీరు అందించడానికి త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామని తద్వారా పొదిలి పట్టణానికి దాగునీరు అందిస్తామని చెప్పారు.త్వరలో బేస్తవారిపేట నుండి ఒంగోలు పట్టణానికి నేషనల్ హైవే నిర్మిస్తామని పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తామని ప్రజలందరూ ఆ కార్యక్రమానికి సహకరించాలని అన్నారు.

## కోతుల బెడద తో అల్లాడుతున్న జనం



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్29): పట్టణంలోని కోట గడ్డ వీధి పరిధిలో గల పోలీస్ స్టేషన్ బజార్, బీసీ బాలికల వసతి గృహం బజార్ ,శర్మ వీధిలో కోతుల బెడదతో ఆ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు.చిన్నపిల్లలు ,వృద్ధులు అయితే ఆ కోతుల దెబ్బకు భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## వివోఎ ల చేతివాటం.. డ్వాక్రా సంఘాల నిధులు గోల్మాల్

మొదటి పేజీ తరువాయి

జరుగుతుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికీ సదరు అధికారి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం గమనించాల్సిన విషయం. ఏపిఎం బదిలీపై తర్లుపాడు వెళ్ళాడు, తర్లపాడు నుండి మార్కాపురం బదిలీలు జరిగాయి ఈ మరక కొత్త ఏపీఎం అంటించుకుంటాడా...లేదా పాత ఏపిఎం, సీసీలు అంటించుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న ?ఇదంతా ఇలా ఉంటే బ్యాంకులో పనిచేస్తున్న ఒక అటెండర్ తో ఒప్పందం కుదుర్చుకొని 50 వేల రూపాయలు నెల నెల నేను కడతానని ఒక వ్యక్తి నగదును తీసుకున్నాడు. నెల నెల నగదును జమ చేయడం లేదని, లోను కోసం వెళ్లిన సభ్యులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అసలు ప్రతినెల గ్రూప్ సభ్యులతో ఏపిఎం సిసి విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ మీటింగులు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? సదరు సభ్యులకు ప్రతినెల నగదును జమ చేస్తున్నారా? లేదా అని ఆరా తీసే నాథుడే కరువయ్యారు. ఇలా చూసుకుంటూ పోతే మార్కాపురం మండలంలో పలు గ్రామాలలోఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రతి గ్రూపుకు లోను ఇప్పిస్తే వివోలు చేతివాటం సుమారు 3000 నుంచి 4000 వరకు వసూలు చేస్తున్నారని సమాచారం.ఇలా ఒక గ్రామానికి 70 పైగా గ్రూపులు ఉంటే మండలంలో సుమారు 1300 గ్రూపులు ఉన్నాయి. ఈ డబ్బులు అంతా ఎవరికి వెళుతున్నాయి? అని కాస్తా ఆరా తీస్తే అసలు విషయం అధికారులకు అర్థమవుతుంది. దీనిపై జిల్లా అధికారులు దృష్టి సాధించాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు.మరి జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!.

## అధికారులా...? గంగిరెద్దులా..??

మొదటి పేజీ తరువాయి

ప్రారంభం చేశాం అని అన్నారు. దీనికి ముందు మాట్లాడిన కౌన్సిలర్ కనకదుర్గ, మిఠాయి దుకాణాలు పార్క్ లోపల పెట్టించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ పార్కుకి దక్షిణం వైపు ఉన్న షాపులు తొలగించి పార్కు విస్తీర్ణం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కనకదుర్గ వ్యాఖ్యలపై మాట్లాడుతూ అధికారులను మీరు అలా మాట్లాడటం కరెక్ట్ కాదని, ప్రజలు అక్రమ కట్టడాల తొలగింపు ఎప్పుడు జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారని ఆ టైము వచ్చేసింది అని అన్నారు. కూటమిప్రభుత్వం లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అక్రమ కట్టడాలు తొలగింపు విషయంలో ప్రజలు హర్షిస్తున్నారని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూస్తామని తెలిపారు. కౌన్సిలర్ చిన్న షెక్షావల్లి మాట్లాడుతూ మా బ్లాక్ స్లమ్ ఏరియా అని కనీసం ఆరు నెలలైనా ఫాగింగ్ చేయడం లేదని అసలు మార్కాపురంలో ఎన్ని ఫాగింగ్ మిషన్లు ఉన్నాయి ఆటోలు ఎన్ని ఉన్నాయి? వాటికి ఎంత ఖర్చు చేస్తున్నారు బిల్లు లతో సహా కౌన్సిల్ సమావేశంలో తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, కమిషనర్ బివిఎన్ నారాయణ, డి ఈ శ్రీనివాసులు, ఏఈ లు భూపాల్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, టిడిపి కౌన్సిలర్లు నాలి కొండయ్య యాదవ్, పిన్నిక ఆదిలక్ష్మి, వక్కలగడ్డ రమ్య స్వాతి, కోళ భవాని, వైసీపీ కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ ,సిరాజ్, కొత్త కృష్ణ, హర్షిత బాబి మంగమూరి శ్రీనివాసులు,చిన్న షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



## మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన గిద్దలూరు యువకుడు

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 29):గిద్దలూరు పట్టణ వాసి ఖాజా రెహమాన్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన రెహమాన్ మేనమామ అయిన 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అల్తాఫ్ సహకారంతో ప్రయోజకునిగా మారాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి విద్యను రెహమాన్ అభ్యసించాడు. ఇటీవల రాసిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యాడు. పలువురు రెహమాన్ ని అభినందిస్తుండగ తన అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మేనమామతో పాటు కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని రెహమాన్ అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 29): డిసెంబర్ 1వ తేదీ ఆదివారం పట్టణంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం ను విజయవంతం చేయాలని ధర్మజాగరణ జిల్లా ప్రముఖ్ సూరె వెంకట కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం హిందూ సమ్మేళన కార్యక్రమ కన్వీనర్ అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సమాయత్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసెంబర్ నెల ఒకటవ తేదీన గిద్దలూరు పట్టణం లోని విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపం లో జరగనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని, ఈ సమావేశం విజయవంతం కావడం కోసం ప్రతి హిందువు తప్పని సరిగా, క్రియా శీలకంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,హిందూ సంఘం నాయకులు బాల ఈశ్వరయ్య, రాచ బాలుడు,వి హెచ్ పీ పట్టణ అధ్యక్షులు బాజుమేకల రాజు,సీనియర్ నాయకులు రాచర్ల కాసులు,చంద్ర మోహన్, మారుతి ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,బండారి జయ ప్రసాద్, వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం



- ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 29): నగర పంచాయతీ లోని ప్రతి ఇంటికీ తాగు నీరందిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఇంటింటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరడం కూడా జరిగిందని అన్నారు. అలాగే గిద్దలూరు పట్టణానికి తాగు నీరు అందించ డానికి దగ్గరలో ఉన్న రామన్న కతువ నుండి నీరు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో కూడా నీటి ఎద్దడిని నివారించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గిద్దలూరు కి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే గిద్దలూరు నగర పంచాయతీని ఆదర్శమైన నగర పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి కౌన్సిలర్లు, నగర పంచాయతీ అధికారులు కూడా కృషి చేయాలనీ తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా.. ముఖ్యమంత్రి సహాయ నిధి



- సియం సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 29): అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న గిద్దలూరు నియోజకవర్గం లోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించి తానున్నానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి భరోసా కల్పించారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న 19 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు రూ.17,04,843-00 లక్షల రూపాయలు మంజూరు చేయించి, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని, నియోజకవర్గం లో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని పేదలకు మేలు చేయటమే తమ లక్ష్యమన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఆరోగ్య సమస్య వచ్చిందని తెలుపగా, వెంటనే స్పందించి తమకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, సీఎం చంద్రబాబు కు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల లో బేస్తవారిపేట గ్రామానికి చెందిన ఓరుగంటి పద్మజ రూ. 2,25,520,సెట్లెం నాగరాజు రూ. 1,58,846,షేక్ సుభాని రూ. 40,000, బేస్తవారిపేట మండలం అక్కపల్లె గ్రామానికి చెందిన పీరయ్య 26,500, బేస్తవారిపేట చెందిన దూదేకుల నాయబ్ రసూల్ 1,90,310, కంభం మండలం తురివెళ్ళ గ్రామానికి చెందిన షేక్. కరిమున్నీసా 30,900, వేలు, కంభం మండలం సూరేపల్లె గ్రామంకు చెందిన జంగం వెంకట రమణ కు రూ. 1,66,355, గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామానికి చెందిన కుంచం హేమలత కు 90,000, గిద్దలూరు మండలం ఉప్పలపాడుకు చెందిన ఎక్కులూరి పోలీరెడ్డికి 45,000, గిద్దలూరు పట్టణానికి చెందిన దూదేకుల లక్ష్మమ్మకు రూ. 1,39,099,షేక్. మహమ్మద్ రఫీ రూ. 30,786 - 00, పిట్టం గంగాదేవి, బసువపల్లె గ్రామం, కొమరోలు మండలం, రూ. 37,292, ఎంబాడి జోగమ్మ కు రూ. 37,292, బోగోలు చక్రధర్, తాటిచర్ల గ్రామం, కొమరోలు మండలం, రూ. 35,500,కాలే గురప్ప 37,165, దనిరెడ్డి బాలవెంకట రెడ్డి, రూ. 44,328, కొమరోలు మండలం గోపాలపల్లె కి చెందిన అమీషా రూ. 54,986, మాగులూరి శిరీష రూ. 65,000, బత్తుల రాజేష్ రూ. 2,50,004 లు అందచేశారు.



## బ్రాహ్మణ పూజారులకు సత్కారం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 29): సమాజ పురోగతి లో బ్రాహ్మణుల పాత్ర ఎనలేనిదని విద్యా కమిటి మాజీ చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఎర్రగొండపాలెం లోని తన నివాసంలో పవిత్ర కార్తీకమాసం లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ 30 మంది బ్రాహ్మణ పురోహితులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సమాజహితం,లోక కల్యాణం కోసం బ్రాహ్మణ పూజారులు నిరంతరం,పూజలు, యజ్ఞాలు, హోమాలు,చేస్తూ ఉంటారని అన్నారు. ప్రతి సంవత్సరం బ్రాహ్మణ పూజారులను సత్కరించటం, వారిని గౌరవించడం అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, సమాజ శ్రేయస్సు కు సుబ్బారావు చేస్తున్న సేవలు గొప్పవని, కార్తీక మాసం లో ఇంత మంది బ్రాహ్మణులను సత్కరించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పొట్లం మల్లికార్జున శర్మ, నానా సుబ్బయ్య, దిట్టకవి శ్రీనివాసాచార్యులు, పార్థ సారధి,ప్రసాద్,సుబ్రమణ్యం,రఘుశర్మ, మిట్టపాలెం శాస్త్రి,రవి మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
30 శనివారం , నవంబర్ 2024

## మద్యం షాపు వద్దంటూ వినతిపత్రం



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 29): మండలం లోని ముండ్లపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు సినిమా హాల్ వీధిలో మద్యం షాపు వద్దంటూ ఎక్సైజ్ శాఖ సీఐ జయరావు కు వినతి పత్రాన్ని సమర్పించారు. అత్యధికంగా సినిమా హాల్ వీధిలో పలు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉండే మహిళలు చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో ఉన్న మద్యం షాపును తొలగించాలని సీఐ జయరావు ను గ్రామస్తులు కోరారు.

## కేదారేశ్వరుని సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు



అగ్ని న్యూస్,తర్లుపాడు(నవంబర్ 29): మండలం లోని కేతగుడిపి గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ గంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు,ఆయన దుర్గా కుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రఘు శర్మ, అన్నా దంపతులచేత స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ చేయించారు. పూజాది కార్యక్రమాలలో అన్నా దంపతులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మాత శిశు సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలి



### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యములో మాత శిశు సంరక్షణ సేవలపై డి.యమ్.హెచ్.ఓ., డి.సి.హెచ్.ఎస్. సూపరింటెండెంట్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇప్పటి వరకు సాధించని ప్రసవాల లక్ష్యాలను అనగా నెలకు రెండువేల ప్రసవాలు ప్రతి నెల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధించుటకు ఆచరణ ప్రణాళికను జనాభా మరియు ఇ.డి .డి లేఖ ఇ.యల్.ఏ, ప్రకారం తాయారు చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ప్రయివేట్ ఆసుపత్రులలో జరిగిన ప్రసవముల వివరములను సేకరించుటకు ప్రోగ్రాం అధికారుల ఆధ్వర్యములో టీం లను ఏర్పాటు చేసి సర్వే నందు సేకరించవలసిన సమాచారం కొరకు ప్రశ్నలను తాయారు చేయవలసినదిగా ఆదేశించారు. డిసెంబర్ మాసములో జరుగు ఆషా డే కార్యక్రమమునకు అందరు ఆషా లు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రములు, ఏరియా ఆసుపత్రులు, ప్రసూతి ఆసుపత్రులు, సర్వజన ఆసుపత్రులలో సాధారణ ప్రసవములు పెంచాలని సూచించారు. సాదారణ, కష్టతర కాన్పులకు అవసరమైన మౌలిక వసతులను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల పరిధిలో నమోదు అయిన అందరు గర్భవతులకు ప్రణాళిక ప్రకారం అన్ని వైద్యసేవలు సకాలంలో అందించి వివరములను యమ.సి.పి. కార్డు , ఆర్ సి.హెచ్ రిజిస్టర్ , మరియు హెచ్.యమ.ఐ.ఎస్. పోర్టల్ నందు నమోదు చేయవలసినదిగా సూచించారు. నమోదు అయిన గర్భవతులలో ప్రమాదకర గర్భిణీస్త్రీలను గుర్తించి వారికీ బర్త్ ప్లాన్ తాయారు చేయవలసినదిగా సూచించారు. ప్రమాదకర గర్భిణీస్త్రీల వివరములను సేఫ్ డెలివరీ క్యాలండర్ నందు నమోదు చేసి వారి యోగ క్షేమములను పర్యవేక్షించు బాధ్యతను ఆరోగ్య పర్యవేక్షకులకు అప్పగించి ప్రతిరోజు సమీక్ష చేయాలని ఆదేశించారు అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రమును సందర్శించి అక్కడ ఓ.పి . వివరములు హాజరు పట్టీని పరిశిలించి ఉద్యోగస్తులు సకాలంలో విధులకు హాజరు కావలెనని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి , డాక్టర్ టి.జమున, డాక్టర్ సూరిబాబు, డి.సి.హెచ్.ఎస్, డాక్టర్ యమ్.సంధ్యారాణి డాక్టర్ వాణిశ్రీ డి.పి.యమ్.ఓ, పి.డానియల్ , యమ్.సుగుణమ్మ డి.ఫై.హెచ్.యాన్.ఓ, యల్.రాజు స్టేట్ప్రోగ్రాం మేనేజర్ కిలారి మదర్ చైల్డ్ ప్రోగ్రామ్,ఆర్.రేవంత్ ఐ.టి.కన్సల్టెంట్, టి. వాసవి సి.సి.కేర్, కె.వి.సుబ్బలక్ష్మి డి.పి.ఓ. ఎన్.ఆర్.హెచ్.యమ్, మొదలగు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## ఫ్లై యాష్ సమస్యకు పరిష్కారం చూపుతానని సీఎం చెప్పారు

### - ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

(అగ్ని ప్రతినిధి,అమరావతి)తాడిపత్రి ఫ్లైయాష్ పంచాయితీ సీఎం చంద్రబాబు వద్దకు చేరింది. సీఎంతో సమావేశం అనంతరం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. "థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే బూడిద (ఫ్లైయాష్ పూర్తిగా ఉచితం. పీఎంఈజీపీలో భాగంగా స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ఫ్లైయాష్ తీసుకెళ్తున్నాం. ఈ అంశాలపై సీఎం ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చాం. జేసీ ప్రభాకర్రెడ్డి మాత్రం పెద్ద లేఖ రాశారు. లేఖ రాసిన వారు స్వయంగా రావాలి కదా? విలువలేని ఫ్లైయాష్ గురించి వివాదం తీసుకొచ్చారు.బూడిదను దూరంగా తీసుకెళ్లడం దేనికి? స్థానికుల ఇచ్చిన తర్వాతే ఇతరులకు ఇవ్వాలని సీఎంకు చెప్పాం పోలీసు, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదం పరిష్కరిస్తామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఆయన ప్రాంతంలో ఉంది కాబట్టే ఫ్లైయాష్ అడుగుతున్నారు. ఏదైనా ఆయన కూడా సీఎం వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలి. కానీ, ఎందుకు రాలేదు?" అని ఆదినారాయణరెడ్డి ప్రశ్నించారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



## - మంత్రి డోలా ను కోరిన ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ నాయకులు

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి ఎ.పి.యన్.జి.జిఓ ల అగ్ర నేతలు కోరారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలపై మంత్రితో అరగంట పాటు వారు చర్చించారు.అనంతరం 22 అంశాలతో కూడిన వినతిపత్రం అందించి, సమస్యలు పరిష్కారం చేయాలని,ముఖ్యమంత్రితో జరగనున్న సమీక్ష సమావేశంలో ప్రధాన అంశాలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.ప్రధానంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కామన్ అపాయింట్ మెంట్ డేట్ ఇవ్వాలని,మెరిట్ కం రోస్టర్ విధానంలో సీనియారిటీ లిస్టులు తయారు చేయాలని, జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ మంజూరు చేయాలని,డేట్ ఆఫ్ జాయినింగ్ నుండి నోష్నల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని,ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో సచివాలయ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని, యన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఉద్యోగుల పై వత్తిడి లేకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ సర్వేలకు తగిన సమయం కేటాయించి ఉద్యోగులపై వత్తిడి తగ్గించాలని,విద్యావంతులైన సచివాలయ ఉద్యోగుల సేవలు ఉన్నంతంగా ఉపయోగించుకునేలా తగిన చర్యలు తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని నాయకులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ సొసైటీ బిసి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉద్యోగుల పదవి విరమణ వయసుని 60 నుంచి 62 సంవత్సరాలకు పంచే విషయాన్ని కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి,రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.హెచ్.పురుషోత్తమనాయుడు,పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.రమణ,రాష్ట్ర కోశాధికారి రంగారావు,గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషాతదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యుని ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్న జనసేన నాయకులు ఇమ్మడి



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 29): గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చీఫ్ బయోకెమిస్ట్ చకిముకి శ్రీనివాసులు పదవి విరమణ కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, ఆయన సతీమణి ఇమ్మడి నాగ సుందరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ శ్రీనివాసులు చేసిన సేవలను తెలియజేస్తూ, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రామకృష్ణ, కంభం వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

(అగ్ని ప్రతినిధి, అమరావతి)డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతుండటం పై పవన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాకినాడ జిల్లా డీఎస్సీవో ఎంవీ ప్రసాద్‌పై చర్యలు తీసుకున్నారు. ఎంవీ ప్రసాద్‌ను, పౌరసరఫరాల శాఖ కమిషనరేట్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి డీఎస్సీవోగా లక్ష్మీదేవికి బాధ్యతలు అప్పగించారు.

## ఒంగోలు వి2 స్పా సెంటర్ పై పోలీసుల దాడి




(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)ఒంగోలు పట్టణంలోని వి2 స్పా సెంటర్ పై పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు చేశారు. దాడిలో గంజాయి ప్యాకెట్లు ,కండోమ్ ప్యాకెట్స్ లభ్యం అవ్వటంతో నిర్వాహకుడి పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒంగోలు లోని పార్వతమ్మ గుడి దగ్గరలోని వి2 స్పా సెంటర్ లో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లు పక్క సమాచారంతో  ఒంగోలు వన్ టౌన్ పోలీసులు రైడ్ చేసినట్లు సమాచారం.వి2 స్పా సెంటర్ పై రైడ్ జరిగిన సమయంలో  పురుషుడు,ఓ మహిళ తో మసాజ్ చేయించు కుంటున్నాడని పోలీసులు తెలిపారు.అలానే గంజాయి ప్యాకెట్లు, కండోమ్స్ ప్యాకెట్లు దొరకడంతో నిర్వాహకుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.









# కాకినాడ పోర్టు లో కాటమరాజు హీరోయిజం

(అగ్ని ప్రతినిధి, కాకినాడ)కాకినాడ పోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం విస్తృత పర్యటన నిర్వహించారు. కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుండటం పై పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలను పట్టించుకోవాలి కదా? అంటూ స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పై ,పోర్టు అధికారులపై మండిపడ్డారు.ఇటీవల 640 టన్నుల బియ్యాన్ని పట్టుకున్న ప్రాంతానికి నౌక లో వెళ్లారు. ఈ పోర్టు నుంచి గత పాలనలో మొదలైన అక్రమ రవాణా ఇప్పటికీ కొనసాగుతోంది. జవాబుదారీ తనం లేదు' అని పవన్ మండిపడి ఎక్స్ నందు ట్వీట్ చేశారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)